31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు : 8

## వైభవంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

◆పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 29 :** ధర్మపురి పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం 19 వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం మేళతాళాలతో అయ్యప్ప శరణుగోషతో అయ్యప్ప ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా గోదావరి నదికి తీసుకువెళ్లి ఆరట్టు ఉత్సవం వైభవంగా నిర్వహించారు.అనంతరం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో మూల విరాటు పంచామృతాల తో వివిధ పనుల రసాలతో అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి 18 మెట్ల పడిపూజ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ఆలపించిన పలు భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ స్వామి వారిని దర్శించుకొని పడిపూజలో ఉత్సవాల్లో భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు భీమనాతిని అశోక్ మంగ, గురుస్వాములు పెండ్యాల బాలకృష్ణ, కసోజ్జుల రాజేశ్, జనార్ధన్, అయ్యప్ప స్వామి దీక్ష పరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# అనంత్, ప్రతాప్‌లు జగిత్యాల అన్నలే!

◆మహారాష్ట్ర లొంగుబాటుతో వెలుగు లోకి వికాస్ ఏఅనంత్

◆ఛత్తీస్ ఘడ్ లో లొంగిన జిల్లా అగ్రనేత కాశీరామ్

**జగిత్యాల ప్రతినిధి:** మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్‌లో రెండు చోట్ల లొంగి పోయిన 13 మంది మావోయిస్టుల్లో ఇద్దరు ముఖ్య నేతలలో అనంత్,ప్రతాప్ లు జగిత్యాల జిల్లాకు చెందినవారు కావడంతో సంచలనం నెలకొంది. అనంత్ తల్లితండ్రులు 1980 నాటికి విప్లవ కుటుంబం.జగిత్యాల జిల్లాలోని ఓ మారుమూల కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో నుండి సాయిలు తన కుటుంబం ను విప్లవ కార్యాచరణ కోసం ముంబై లో ఒక ప్రాంతానికి వెళ్ళాడు.అక్కడ ఉండే సాయిలు విప్లవ అవసరాల కోసం బస్తర్ లోని అన్నలుండే ప్రాంతంలో వెళ్ళివస్తూ,తిరిగి భార్య పిల్లలతో కలిసి ఉండే వారు.విప్లవ కారుల అవసరాల కోసం పలు చోట్ల కు టుంబాలను పెట్టి వారిని మావోయిస్టు పార్టీ అవసరాల నిమిత్తం ఉపయోగిం చుకునే వారు.ఆ సమయంలో సాయి లుకు ముగ్గురు పిల్లలు జన్మించారు. తర్వాత సాయిలు అనారోగ్యం పాలయ్యారు మృతి చెందడంతో భార్య తిరిగి ఇంటికి వచ్చింది.కానీ పార్టీ కార్యక్రమాల్లో భాగంగా సాయిలు కూతురు.కొడుకు అనంత్ తండ్రి ఆశయసాధనలో అడివి బాట పట్టారు.ఆల సాయిలుకు పుట్టిన కొడుకు,కూతురు విప్లవానికి అంకిత మయ్యారు.కొంత కాలం క్రితం అనంత్ ఏవికాస్ చెల్లి ఒక యౌవకుడిని వివాహం చేసుకుని అడివినుంచి వెళ్లి సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు .సాయిలు కొడుకు వికాస్ ఏఅనంత్ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ఎంఎంసీ కమిటీలో చేరాడు. మహా రాష్ట్ర.మధ్యప్రదేశ్.ఛత్తీస్ ఘడ్ మూడు రాష్ట్రాల కార్నర్ ఏరియను ఏర్పాటు చేసి మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీని ఖరారు చేసారు.కొత్త కమిటీకి అనంత్ను నియమించారు.ఇటీవల పార్టీ రాష్ట్ర వ్యవహారాల పక్షాన తాము మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు మాదిరిగా లొంగుబాటుకు సిద్ధమే అని స్పష్టం చేశారు.అప్పటినుండి ఆయన పేరు వెలుగు చూడటం మొదలైంది.ఎవరి అనంత్ అని ఎదిరి చూస్తున్న సమ యంలో పలు లేఖలు రాశారు.జనవరి నెలలో ఆయన లొంగుబాటు గురించి చెప్పారు కానీ తీరా

-2లో






## కాంగ్రెస్ బీసీల పక్షపాతి

◆కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు

◆సమన్యాయం

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 29 :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం కల్పిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ చేస్తూ చట్టం చేస్తే గవర్నర్ ఆమోదం తెలుపలేదని బీసీలకు రిజర్వేషన్ కోసం చట్టసభ ఏర్పాటు చేస్తే ఆ చట్టసభకు కనీసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కాలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక సెక్యులర్ పార్టీ అని, బడుగు బలహీన వర్గాల అందరికీ న్యాయం చేస్తూ మంత్రివర్గంలో సైతం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్య మంత్రి వెంట ఏ ఒక్క బడుగు బలహీన వర్గాల మంత్రికి స్థానం లేదని, నేడు సీఎం రేవంత్ రెడ్డి పక్కన దళిత బడుగు బలహీన వర్గాల మంత్రులందరు ఉన్నారని తెలిపారు. కొండ గట్టు బస్సు ప్రమాదంలో

2లో

## విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

◆సమాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి

◆మానవ జీవితాన్ని ప్రకృతితో అనుసంధానించడమే సైన్స్ ఉద్దేశం

◆కలెక్టర్ పమేలా సత్పతి

◆ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 :** విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం,అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వ కారణం అని అన్నారు.ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్‌లో సైన్స్ మ్యూజి యం ఉందని,ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా

2లో

## మెట్‌పల్లిలో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సర్వే



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,నవంబర్ 29 :** మెట్‌పల్లి పట్టణంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సర్వే చేపడుతున్నట్లు మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ తెలిపారు.శనివారం పట్టణంలోని 26 వార్డుల్లో డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ హైదరాబాద్ ఆదేశాల మేరకు ఆర్‌వీఐ సాఫ్ట్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో డేటా సేకరణ, మౌళిక వసతుల వివరాలు, రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజి వ్యవస్థ, ఇంటి నంబర్, ఇంటి యాజమాని, ప్రాంతం వివరాలు సేకరిస్తారని తెలిపారు. మెట్పల్లి పట్టణ సమగ్రాభివృద్ధికి చేపట్టే ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

## డిప్యూటి డిఎంహెచ్‌వోకు సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 29 :** ఇటీవలే జిల్లా ఉప వైద్యాధికారిగా పదోన్నతి పొందిన డా.ముస్కు జైపాల్ రెడ్డిని శనివారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామానికి చెందిన యువకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యువకులు డా.జైపాల్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు మహ్మద్ సోహేల్,బదుగు గోపాల్,రత్నకుమార్,ఆనేజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తనిఖీ



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 29 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి, జిల్లా పంచాయతీ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు రమేశ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. విద్యార్థులకు అందజేసే భోజనంలో నాణ్యత పెంచాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు బోధించే విధానంలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి ప్రధానోపాధ్యాయుని తో పాటు ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీకాంత్, ఎంపీఓ జగదీష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలో వెళ్ళి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 29 :** తెలంగాణ రాజకీయ పరిణామాల్లో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, ఇందిరమ్మ చీరలు ధరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించాలని పిలుపునిచ్చారు అనే అంశం రాజకీయ చర్చకు దారితీసింది.ఈ నేపథ్యంలో, కల్వచర్ల గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న డాక్టర్ శరణ్య యాదవ్ నేడు తమ నామినేషన్ పత్రాలను ఇందిరమ్మ చీరలోనే వేసిన విషయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళా సాధికారత మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని వ్యక్తపరిచే సంకేతాత్మక చర్యగా ఇది పరిగణించబడుతోంది.గ్రామస్థులు, స్థానిక నాయకులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ శరణ్య యాదవ్‌కు తమ మద్దతును ప్రకటించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామం గ్రామ రాజకీయాలను మరింత ఉత్సాహభరితంగా మార్చింది.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...** మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు.మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలు గుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు.విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం – పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు.మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృథా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు.విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు.ప్రకృతితో మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్థకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు.జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధి కారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీసీల పక్షపాతి

**మొదటి పేజీ తరువాయి...**60 మంది చనిపోతే నాటి ముఖ్యమంత్రి కనీసం బాధితులను పరామర్శించలేదని ఆరోపించారు. రిజర్వేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, 42 శాతం రిజర్వేషన్ తో ఎన్నికలకు నోటిఫికేషన్ ఇస్తే కొందరు కోర్టుకు వెళ్లి స్టే తేవడంతో ఎన్నికలు ఆగిపోయాయని పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లాలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తే ఆనాటి సీఎం, మంత్రులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, నేడు బిసి వర్గాలకు అన్యాయం జరిగిందని ఆరోపించడం శోచనీయమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక బీసీ బలహీనవర్గ మంత్రిగా ఉన్న ఈటెల రాజేందర్ ను బయటకు వెళ్లేలా చేసి అదేవిధంగా ఎస్సీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాజ్యయ ను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేశారని గుర్తు చేశారు. నేడు అన్ని వర్గాల మంత్రులు, ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజలు సీఎం రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. బీసీలకు ప్రాధాన్యతను ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఒక బిసి నాయకుడని, మంత్రులు ప్రభాకర్, శ్రీహరి, కొండ సురేఖ తదితర బీసీలు మంత్రులుగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. మలి దశ ఉద్యమంలో పోరాటంలో కీలకపాత్ర వహించిన బలహీన వర్గాల కవి అందెశ్రీ చనిపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కొడుకు వలె అన్ని తానై చేసారని, పాడె మోసారని, అదే మాజీ సీఎం కేసిఆర్ అమరులకు కనీసం నివాళులర్పించ లేదని ఆరోపించారు. జిల్లాలో సైతం ఒక బీసీ నాయకునికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘసభట్ల దినేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, సింహరాజు ప్రసాద్, రామ్ దేని మొగిలి, బాలగౌడ్, జాజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంత్, ప్రతాప్‌లు జగిత్యాల అన్నలే!

**మొదటి పేజీ తరువాయి....** చూస్తే అనుకున్న సమయానికి నెల రోజుల ముందే అంటే శుక్రవారం మహారాష్ట్ర పోలీస్ అధికారుల వద్దకు తన సభ్యులతో వెంట తెచ్చుకున్న ఆయుధాలతో సహా బయటకు వచ్చి లొంగిపోయారు.లొంగిపోయే వరకు వికాస్ ఏఅనంత్ జగిత్యాల జిల్లా వాసిగా పెద్దగా గుర్తింపు లేదు.దీంతో అనంత్ సరెండర్ జిల్లాలో సంచలనాలుగా మారాయి. అనంత్ మావోయిస్ట్ పార్టీ లో ఉండి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఉన్నట్లు ఇటు రాష్ట్ర పోలీస్ యాంత్రాంగం, ఎస్, ఐ, బి, ఎస్పి విభాగం, జిల్లా పోలీస్ యంత్రాంగం రికార్డులో కూడా అనంత్ పేరు లేదని తెలిసింది.

**42 ఏళ్ల తర్వాత తిరిగొచ్చిన కాశీరామ్ .!**



జగిత్యాల ప్రాంత విద్యార్థి అయిన బత్తుల కాశీరామ్ 1983 సంవత్సరాల క్రితం సాయిరెడ్డి అనే ఓ పేరుతో పంజాల నారాయణ కమాండర్ గా అప్పుడు పీపుల్స్ వార్ లో దళం ఏర్పాటు చేశారు. అతను ఆ సమయంలో బత్తుల కాశీరామ్ దళ సభ్యుడిగా ఉన్నారు. కొద్దికాలం అంటే 1986 లో కాశీరామ్ ను బస్తర్ లోని ఓ ప్రాంతానికి వెళ్లి పోయారు.అప్పటి నుండి ఆయుధాలను తయారు చేసే పనిలో పడ్డారు సుమారు 43 ఏళ్ల పాటు పార్టీ లో ఉన్న కాశీరామ్ పైన మహారాష్ట్ర,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో కాశీరామ్ ఏప్రతాప్ పైన 25 లక్షల రూపాయల రివార్డ్ ను ప్రకటించారు. కగార్ తలపెట్టి మరీ పెద్ద ఎత్తున ఎన్కౌంటర్ చేసి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించింది. భారీ సంఖ్యలో సహచరులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత దిగులుతో అడవిలో ఉన్న ఒక్కరు ఒక్కరుగా బయటకు వచ్చి లొంగిపోతు న్నారు.శుక్రవారం సాయంత్రం ఛత్తీస్ఘడ్ లో ప్రతాప్ పది మంది మావోలతో సహా సరెండర్ అయ్యారు. ఈ ఇద్దరి లొంగు బాటు నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో పెను సంచలనాలుగా నమోదయ్యాయి .

# ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**-సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలి**
**పలు స్కానింగ్ సెంటర్ల పరిశీలన**
**జిల్లా ఉప వైద్యాధికారి: డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల నవంబర్ 29 :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇచ్చి గర్భిణీ స్త్రీలకు అన్ని విధాలైన మెరుగైన వైద్యసేవలు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి తెలిపారు శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలు వసతులు చికిత్సా విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు గర్భిణీలతో మాట్లాడి వారి సమస్యలు అవసరాలపై ఆరా తీశారు తల్లి శిశు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను కూడా ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు సూపర్వైజర్ల పనితీరును సమీక్షించిన ఆయన అన్ని విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ సునీత రాణి వైద్యులు చైతన్య సుధ విజయలక్ష్మి వినోద్ రమేష్ హెల్త్ఎడ్యుకేటర్ భూమేష్ సూపర్వైజర్లు శంకర్ ధనుంజయ్ ఫార్మాసిస్ట్ నాగభూషణ్ ఉదయ్ ప్రసాద్, రబ్బానీ రియాజ్, సాజిద్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు స్కానింగ్ సెంటర్ల తనిఖీలు తదుపరి పలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన ఉప వైద్యాధికారి నామ్స్ ప్రకారం అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు లింగ నిర్ధారణ పరీక్షల సమయంలో గోప్యత ను కచ్చితంగా పాటించాలన్నారు నిబం ధనలను ఉల్లంఘించినట్లయితే చట్ట రీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**

**చురకలు విలేకరి, జగిత్యాల/ వెల్గటూర్, నవంబర్ 29 :** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే వేగ వంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తెలిపారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని ధాన్యం కొను గోలు కేంద్రాన్ని, వెల్గటూర్ మండలంలో శ్రీనిధి, కృష్ణ రైస్ మిల్లులను,మరియు గొల్లపల్లి మండలంలోని సూర్య రైస్ మిల్లును అదనపు కలెక్టర్ లత ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్‌గా చెక్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు



కల్పించాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యంలేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీ ల సమస్య లేకుండా జాగ్రత్త సహించా లని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వ హకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్లు, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ జారీ చేసిన జీవో 46 పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**-రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిజెపి ఆందోళన....జీవో ప్రతుల దహనం... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 :** బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 పై కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమ న్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి,జీవో 46 ప్రతులను దహనం చేశారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్,ఓబీసీ రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలేనని స్పష్టం గా బీసీ సమాజానికి అర్థమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ ఇన్నాళ్లు రాజకీయ డ్రామాలు చేసిందని,నేడు జీవో 46జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ సర్కార్ బీసీ ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు కేవలం 22 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దారుణం అన్నారు. దీంతో ప్రస్తుత గ్రామపం చాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగు తుందని తెలిపారు. జీవో 46 ను ప్రభుత్వం ఉపసంహరిం చుకోవాలని, లేకపోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు గుజ్జ శ్రీనివాస్,బండ రమణారెడ్డి ,ఏన్నం ప్రకాష్ , నరహరి లక్ష్మారెడ్డి ,గుంజేటి శివకుమార్,శానగొండ వాసు, నాంపల్లి శ్రీనివాస్, మాసం గణేష్, అవదుర్తి శ్రీనివాస్ ,తిరుపతి సుధాకర్ పటేల్,హరి ప్రసాద్ పటేల్,ఎడ్ల ప్రసన్న,రంగు సంపత్ గౌడ్,కట్ట రాజు,వొద్నలా కోటేశ్వర్ బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్ పర్వతం మల్లేశం,బత్తిని మహేష్,అజయ్ ,నారాయణ,తిరుమల్ రెడ్డి, కచ్చ కాయల,రాజేంద్రప్రసాద్, గుంటుక శంకర్ లతోపాటు వివిధ మోర్చా బాధ్యులు,కరీంనగర్ జోన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్‌ను కలిసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.జైపాల్ రెడ్డి



**చురకలు ప్రతినిధి,కోరుట్ల నవంబర్ 29 :** జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓగా పదోన్నతి పొందిన డా. జైపాల్ రెడ్డి శనివారం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌ను వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే సంజయ్ ఆయనకు పదోన్నతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్‌టియు టిఎస్ సంఘం చేయూత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిషత్ పాఠశాల కేశాపూర్‌లో పనిచేయుచున్న ఆవుల రవి సెకండరీ గ్రేడ్ టీచర్ సెప్టెంబర్ 12న రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శనివారం పిఆర్‌టియు టి ఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి,వారి కుటుంబానికి రూపాయలు లక్ష చెక్కును అందజేశారు. ఇక్కడ పి ఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఆనందరావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి, ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు,మండల అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## చివరిరోజు హెూరాహెూరి నామినేషన్ దాఖలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, నవంబర్ 29 :** తోలి విడత గ్రాను పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో మెట్ పల్లి మండలంలోని గ్రామాల్లో చివరిరోజు నామినేషన్ దాఖలు ప్రక్రియ హెూరాహెూరి కొనసాగింది. ఈ మేరకు చౌలమద్ది గ్రామంలోఎన్నికల నామినేషన్ కేంద్రన్ని ఎంపీడీఓ సురేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియకు శనివారం చివరిరోజు కావడంతో కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న మంత్రి



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 29 :** జగిత్యాల పట్టణ కేంద్రంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం నివాసంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీక్షపరులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**-ఎన్నికల ప్రక్రియపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి**
**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 29 :** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్వోలకు, ఏఆర్వోలకు ఫేజ్ -3 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణ లో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. అధికారిక ప్రకారం మాత్రమే రిజర్వేషన్ అంశాలను పరిశీలించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసీల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8, వార్డు సభ్యులకు 6 కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు అయితే తమకు తెలియ జేయాలని అన్నారు.అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయాలని, లేనిచో అట్టి నామినేషన్ ను తిరస్కరించాలని సూచించారు. ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. జిరాక్స్ కాపీలు వాడవద్దని, వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రొపోజర్ గా ఉండాలని, సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీనోను సంప్రదించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీనో మధుసుధన్, జిల్లా వ్యయ పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ జి. రమేష్,డి ఈ వో రాము, మదన్ మోహన్, రేవంత్, డి వై ఎస్ వో రవి, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో ఘనంగా దీక్షా దివాస్



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 29 :** ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం దీక్ష దివస్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాజీ సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నవంబర్ 29 దీక్షా ఫలితంగా డిసెంబర్ 9 ప్రకటన,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ పోరాటాన్ని, నాటి ఉద్యమ స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి బిసగొని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి ఆశోక్ రావు, తిమ్మాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మకంటి గంగారాం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బోజ్జ మహేష్, మాజి వార్డు సభ్యులు పిట్ట ప్రేమ్ సాగర్,సంబేట శంకరయ్య,కాళ్ల రాజేందర్, తోడేటి రాజయ్య, నలువాల కిషన్,లింగం రవి,బోజ్జ నర్సయ్య,చుంచు నారాయణ,బండపల్లి గంగన్న,ర్యాకల లింగన్న,కాళ్ల దర్శయ్య, బుచ్చన్న, మహిళలు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 29 :** జగిత్యాల పట్టణంలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 25వ వార్డులో రూ.35 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని, అధికారులు పనులను నిరంతరం పరిశీలించాలన్నారు.పట్టణ ప్రజలకు సమస్యలు లేకుండా సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుముల్ల పవన్, ఏఈలు అనిల్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఆర్ఎస్ఐకి ఆత్మీయ వీడ్కోలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 29 :** పోలీస్ శాఖలో గత 40 ఏళ్లుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏఆర్ఎస్ఐ రాజేశ్వర్ ను శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి సేవలు మరువలేనివన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు. ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వలు కిరణ్ కుమార్, వేణు, సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాయికల్‌లో 10 నామినేషన్ కేంద్రాల ఏర్పాటు



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 29 :** రాయికల్ మండలంలో 32 గ్రామపంచాయతీలకు గాను మండల వ్యాప్తంగా 10 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారి ఎంపీడీవో చిరంజీవి తెలిపారు.అల్లిపూర్ కేంద్రంలో అల్లిపూర్, కుర్మ పల్లి, శ్రీరాం నగర్,సింగరావు పేట్, కిష్టంపేట గ్రామాలు, ఉప్పు మడుగు కేంద్రంలో ఉప్పుమడుగు, అయోధ్య, ఆలూరు కేంద్రంలో ఆలూరు, వీరాపూర్, రాజనగర్,తాట్లవాయి కేంద్రంలో తాట్లవాయి,అలియా నాయక్ తాండ, కైరిగూడెం,ధర్మాజీపేట్, కట్కాపూర్ కేంద్రంలో కట్కాపూర్,దావన్ పెల్లి, వస్తాపూర్,ఒడ్డే లింగాపూర్ కేంద్రంలో ఒడ్డే లింగాపూర్,బోర్నపల్లి, చింతలూరు, మంథ్యా నాయక్ తాండ, కొత్తపేట్ కేంద్రంలో కొత్తపేట్, మూట పెల్లి, వడ్డెర కాలని, ఇటిక్యాల్ కేంద్రంలో ఇటిక్యాల్, రామారావు పల్లె, మైతాపూర్ కేంద్రంలో మైతాపూర్,చేర్ల కొండాపూర్, కుమ్మరి పెల్లి,భూపతిపూర్ కేంద్రంలో భూపతిపూర్,రామాజీపేట్ గ్రామాలు సర్పంచు,వార్డు మెంబర్ల నామినేషన్లు దాఖలు చేయాలని అన్నారు.రెండో విడత జరిగే పంచాయితీ ఎన్నికలకు నవంబర్ 30నుండి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన సామాగ్రిని అందించిన తెలిపారు.మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేశామని ఎన్నికల నియమ నిబంధనలను అభ్యర్థులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సుష్మ, పిఆర్ఏఈ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల దత్తత కార్యక్రమంపై అవగాహన



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 :** కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో గల సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్ శిశు సంరక్షణ కేంద్రంలో "దత్తత మాసం" సందర్భంగా పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు , దత్తతకు దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో న్యాయపర పైన దత్తత, రక్తసం బంధీకులనుండి మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలనే విషయంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శ్రీరామోజు ధనలక్ష్మి ,డిసిపిఓ పర్వీన్ , సంరక్షణ కేంద్రం ఉపాధ్యక్షుడు వకులా వకులా-రాజారెడ్డి.డిసిపియు,చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది శిశుగృహ మేనేజర్ తేజస్వి పూదరి శాంత,జోగు తిరుపతి, రాజు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్,మాడుగుల రమేష్,మాదాసు కవితాదేవి, మునిగంటి మునిగంటి రాజకుమార్ రాజకుమార్ సాదినేని రమేష్,నాయిని స్వప్న సుందర గిరి సాయి కిరణ్ గౌడ్, కడే మహేష్, ఎడ్ల ప్రియాంక సంరక్షణ సిబ్బంది శ్రీనివాస్,కృష్ణవేణి,బాల సదన్ సూపరింటెంట్ సంతోషిని,శ్రీలత, లక్ష్మి సరస్వతి , ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 29 :** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణం లో, కోడిమ్యాల మండల కేంద్రంలో పలు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించడంలో పాఠశాలల యాజమాన్యాలు పూర్తి విఫలమయ్యాయని, నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాఖిబ్, రేవంత్, గణేస్, మనోహర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**-గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి**



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 29 :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కరీంనగర్ మాజీ మేయర్ వై సునీల్ రావు పిలుపు నిచ్చినారు.శనివారం వీణవంక మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వై.సునీల్ రావు మాట్లాడారు.స్థానిక సంస్థల ఎలక్షన్లు బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలనలో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామం పంచాయతీలలో ఒక చీపురు కట్ట కొనాలన్న కేంద్ర నిధులను తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల్లో గ్రామాలకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదు. ఎంపీ, కేంద్ర హోం సహాయ మంత్రి ల బండి సంజయ్ కుమార్ తన పార్లమెంటు అభివృద్ధి కొరకై వేల కోట్ల నిధులు కేటాయిస్తున్నాడు గ్రామాల అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా పది లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం సొంతం గా ఫండింగ్ పెడతానని ప్రజలకు తెలియజేయుతున్నారు మీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పైసలు ఇచ్చే ప్రభుత్వం లో పనిచేస్తున్న కార్యకర్తలను మీ సర్పంచి అభ్యర్థుల గెలిపించుకోండి ఇలాంటి ఒక రూపాయి ఇవ్వని అభ్యర్థులకు ఓటు వేసి గ్రామాలు అభివృద్ధికి కుంటుపడుతుందని మేము కోరడం జరుగుతుంది కావున మా అభ్యర్థులు గెలిపించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు స్థానిక పార్లమెంటు సభ్యుడు ప్రత్యేకమైన నిధులతో చెరువతో మీ గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు,జిల్లా కార్యదర్శి చెన్న మాధవుని నరసింహారాజు, గొడుగు వినోద్, మాడుగురి సమ్మిరెడ్డి, లింగారెడ్డి ,ముత్యాల రవీందర్,కొండల్ రెడ్డి, ఎల్లా గౌడ్,వీరాస్వామి, స్వామి, దాసారపు అశోక్,మోటం శ్రీనివాస్,కంకల సంతోష్, మడికొండ వెంకటేష్,చేతి వెంకటేశ్వర్లు,పత్తి శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి,తోడేటి శ్రీనివాస్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**-పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 29 :** ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఏ అనుమానాస్పద పరిస్థితులైనా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ అన్నారు.గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ కార్యకలాపాల క్యాలెండర్ ను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి డిఎల్ ఎస్ ఎ. పి.లక్ష్మణాచారి సమన్వయంతో శనివారం సిరిసిల్ల పట్టణంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పిల్లలపై లైంగిక నేరాల నివారణ, పోక్సో చట్టం కింద ఉన్న కఠిన శిక్షలు, బాధిత పిల్లల హక్కులు మరియు ఫిర్యాదు బాధ్యత వంటి అంశాలను వివరించారు. పిల్లలపై ఏ విధమైన వేధింపులనైనా సహించకుండా చట్టపరంగా చర్యలు తీసుకునేలా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూర శ్వేత,లోక్ అదాలత్ సభ్యులు ఆడేపు వేణు,గుర్రం ఆంజనేయులు,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,జ్యోతి,ప్యానెల్ అడ్వకేట్ .అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 29 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఆర్.ఎస్సై కాంతయ్య ఏ.ఆర్. పోలీస్ హెడ్ క్వార్టర్స్ విభాగం నుండి,ఎస్సై అజ్మత్ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పదవీ విరమణ పొందారు.కరీంనగర్ డీసీపీ భీంరావు ముఖ్య అతిథిగా హాజరై,పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ గారు మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.డీసీపీ భీంరావు స్వయంగా పదవీ విరమణ పొందిన ఇరువురు ఎస్సైలకు పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి,వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) శ్రీ మేడ కిరణ్‌కుమార్,కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ములరాపూర్ గ్రామ సర్పంచ్‌గా లాస్య



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని మూలరాంపూర్ గ్రామ సర్పంచ్‌గా కానుగంటి లాస్య రాజశేఖర్ సర్పంచ్‌గా ఏకగ్రీవ ఎన్నికయ్యరు.గ్రామ పంచయితి ఎన్నికలలో ములరాంపూర్ గ్రామం నుండి కానుగంటీ లస్య నామినేషన్ మాత్రమే రావటంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నిక పట్ల కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల మనిషి ఏగొలపు మల్లన్నకు జోహార్లు

**-రాణాపూర్ గ్రామంలో సంస్మరణ సభ**
**-మారేడు మిల్లి బూటకపు ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి**
**-ఆదివాసులు జీవించే హక్కును కల్పించాలి**
**-సభకు తరలివచ్చిన ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ( పెద్దపల్లి) నవంబర్ 29 :**ములుగు జిల్లా ఏటూరునాగారం చెల్పక కొలకమ్మ వాగు వద్ద ఆపరేషన్ కగార్‌లో భాగంగా బూటకపు ఎన్ కౌంటర్‌లో అమరుడై ఏడాది గడిచిన సందర్భంలో ఏగొలపు మల్లయ్య ఏ మధు,కమలాకర్ సంస్మరణ సభ స్వగ్రామం రాణాపూర్ లో ఈరోజు జరిగింది.ఈ సభకు మల్లన్నఏమధు సహచరి మీనా అధ్యక్షత వహించారు.ఈ సందర్బంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి పాణి, బంధుమిత్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ కుమారి,సికాస నాయకులు హుస్సేన్‌లు మాట్లాడుతూ వేలాది అటవీ,ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. విప్లవం చనిపోదని అది బూడిద నుండి ఉద్భవిస్తుందని,చెల్పాకలో జరిగిన ఎన్ కౌంటర్‌లో భోజనం తీసుకుపోయే వ్యక్తిని పోలీసులు లోబర్చుకొని అన్నం లో విషం పెట్టి కాల్చి చంపివేశారని ఆరోపించారు.చల్పాక ఎన్ కౌంటర్ ద్వారా దేశం లో ప్రజాస్వామ్యం లేదని నిర్ధారణ అయ్యిందన్నారు.అసమానతలు, ఆకలి చావులు, నిరుద్యోగం, కుల వివక్ష రూపుమాపడంలో, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు.సమస్యలపై గొంతెత్తి మాట్లాడితే నల్ల చట్టాలతో జైల్లాలో నిర్భందించడం దారుణమన్నారు.సరిహద్దులో ఉండాల్సిన 7లక్షల మంది సైన్యం ఈరోజు ఆదివాసీ ప్రాంతాల్లో మొహరించరన్నారు.మంత్రులు, ఎమ్మెల్యే అక్రమంగా వేలకోట్లు రూపాయలు కూడబెట్టుకున్నారని వారిని ఏమి చేయని ప్రభుత్వాలు కానీ ప్రజల కోసం పనిచేస్తున్న నిజమైన విప్లవకారులను బూటకపు ఎన్ కౌంటర్ ల పేరుతో చంపుతున్నారని ఆరోపించారు.ఒకే మతం,ఒకే భాష,ఒకే ఎన్నిక పేరుతొ వికసిత్ భారత్ పేరుతొ దేశ ప్రజలను విభజించే కుట్రకు బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు.మధ్యప్రదేశ్,మహారాష్ట్ర, చట్టిస్ ఘడ్,జార్ఖండ్ నుండి పశ్చిమ బెంగాల్ వరుకు విస్తరించి ఉన్న దండకారణ్యం లో లక్షల కోట్ల విలువైన బ్యాక్సైట్, మాంగనీస్, కోల్ ఖనిజా సంపదను జిందాల్,ఆధాని,అంబాని,మిట్టల్, ఎస్సర్,లాయడ్స్ టాటా,వేదాంత తదితర కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి కోట్ల రూపాయలు దండుకో వడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని,దండకారణ్యంలో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని, గ్రామ సభ తీర్మాణాల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని,అటవీ హక్కు చట్టాలను,రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్‌లను అమలుపరుచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మల్లన్న సహచరి మీనా, అన్నలు ఏగొలపు రాజన్న,లక్షమయ్య, శ్రీనివాస్,చెల్లెలు స్వరూప,కనుక లక్ష్మి రాజకీయ ఖైదీల విడుదల కమిటీ రాష్ట్ర నాయకురాలు సావిత్రిసామాజిక ఉద్యమ నాయకులు ఎరుకల రాజన్నపౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్,నారా వినోద్,పుల్ల సుచరిత,బండారి రాజలింగు, బండి శంకర్, శ్రీపతి రాజగోపాల్, అయిందాల సారయ్య విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న,DLF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వడి సుదర్శన్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశం, రాజు, సుధాకర్ యదాద్రి-భువనగిరి జిల్లా TPFనాయకులు యాదయ్య,కరీంనగర్ జిల్లా TPF అధ్యక్ష,కార్యదర్శులు అరెల్లి మల్లా గౌడ్, అయిందాల అంజన్న Tpf భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పార్వతి అమరుల బందు మిత్రుల సంఘం రాష్ట్ర నాయకులు శాంతక్క, భారతక్క, కవిత,ఉషక్కమా భూమి సంధ్యక్క, అమరుడు,మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు ఖాతా రామచంద్ర రెడ్డి సహచరి మాలతి,దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిళ్ల బాపు,ఆదివాసీ నాయకులు అజయ్ TGBKSనాయకులు మిర్యాల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు సూర సమ్మయ్య,తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కాసిపేట ఉదయ్. MRPS నాయకులు కొండ్ర శంకర్,మాజీ ఉప సర్పంచ్ బాలగోని కుమార్,మాజీ సర్పంచ్ ఆవిడేపు శ్రీనివాస్,కాదాసి తిరుపతి ,పెండ్లి మల్లన్న, భయ్యపు ప్రభాకర్ రెడ్డి, పడాల రమేష్ మోకు దెబ్బ నాయకులు ,నంది నరేష్,దుర్సెటి సాయిలు, అమరగోని సతీష్,మేడగొని రాజయ్య ఏగొలపు శివ, వీరగోని రవి వివిధ ప్రజా సంఘాల నాయకులు,రాణాపూర్ గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు.సభలో ఏట రవి బృందం కళాకారుల పాటలతో అలరించారు.

# కౌన్ బనేగా సర్పంచ్...గ్రామాల్లో వాడి వేడిగా ప్రచారాలు ప్రారంభం...

## -మద్యం డబ్బుల ప్రవాహానికి సిద్ధం...

**చురకలు విలేకరి,కమాన్‌పూర్ నవంబర్ 29 :** గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలలో నయా జోష్ వచ్చింది. చాలా రోజులుగా ఎన్నికలు లేక గ్రామాల్లో సందడి లేక మూగబోయాయి. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికలు రాగానే గ్రామాల్లో ఒకేసారి ఉవ్వెత్తున రాజకీయ వేడి ప్రచార వేడి ప్రారంభమైంది. తమ వర్గాల వారిని ఎలాగైనా గెలిపించుకోవాలని ఎత్తుకుపోయేత్తు వేస్తున్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో మందు, డబ్బులు ప్రభావం చూపనున్నాయి.ఎన్ని రోజులు వేచి చూసిన సందర్భం రానే వచ్చింది, స్థానిక సంస్థల్లో యుద్ధానికి తెరలేచి ంది. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు రావడం తో పల్లెలు వేడెక్కాయి. పల్లెల్లో మద్యం ఏరులై పారనుంది అభ్యర్థులను ఇప్పటికే ఓటర్లు మద్యం డబ్బుల విషయమై ఫోన్లు చేసి అభ్యర్థులను ఇప్పటికే ఓటర్లు మద్యం డబ్బుల విషయమై ఫోన్నిచేసి మా ఇంట్లో ఇన్ని ఓట్లు ఉన్నాయి అంటూ మర్చిగా చేసుకుంటున్నారు. ఇన్ని రోజులు వేచి చూసిన సందర్భం రానే వచ్చింది. స్థానిక సంస్థల్లో యుద్ధానికి తెరలేచింది. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర పన్నికల ప్రధానాధికారి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశాడు. ప్రతి గ్రామంలో ఎన్నికల జోష్ కనిపిస్తుంది.గ్రామాల వారిగా పంచాయతీ,వార్డుల రిజర్వేషన్ విడుదల చేశారు.ఆయా రిజర్వేషన్ ప్రకారంగా పోటీ చేసేందుకు వివిధ రాజకీ య పార్టీల నాయకులు సిద్ధమవుతు న్నారు. ఇప్పటికే అధికార పార్టీ నేతలు ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహాలను సిద్ధం చేసుతున్నారు.బీసీ,ఎస్టీ,ఎస్సీ, జనరల్ స్థానాలకు పోటీలు ఎక్కువగా ఉండే అవణాతం ఉందని రాజకీయ నాయకులు విశ్లేషణ చేస్తున్నారు.తొలి విడుత నవంబర్ 27నుంచి ప్రారంభమయ్యాయి



**గ్రామాల్లో వేడెక్కిన రాజకీయాలు..**

నామినేషన్లు, పోలింగ్ ఫలితాలు డిసెంబర్ 11, రెండో విడత నవం బర్ 30 నుంచి నామినేషన్లు, డిసెంబర్ 14 పోలింగ్, ఫలితాలు, మూడో విడత డిసెంబర్ నుంచి నామినేషన్లు డిసెంబర్ 17 పోలింగ్ ఫలితాలు ఉండవున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో గత సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. రాజకీయాలు వేడెక్కాయి. బీసీ రిజర్వేషన్ ప్రకారంగా కేటాయించిన స్థానాల్లో పోటీ చేసేందుకు వివిధ రాజకీయ పార్టీలు సిద్ధమయ్యాయి. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలో దీంతో రిజర్వేషన్లు లు తరుమారు కావడంతో జనరల్ స్థానాల్లో కూడా బిసి వర్గాలు పోటీకి రంగం సిద్ధం చేసుకుం టున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఆయా నియోయవర్గం ఉన్న ఎమ్మెల్యేలు ఎవరవరిని పోటీలో నిలవలని ఆలోచన చేస్తున్నారు. పెద్దపల్లిజిల్లా లోని మంథని,పెద్దపల్లి, రామగుండం తదితర నియోజకవర్గంలో పంచాయతీలు, వార్డులను కైవసం చేసుకోవడానికి పార్టీలు సిద్ధం అవుతున్నాయి. వీటి పరిధిలో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఆయా నియోజకవర్గంలో అధికార పార్టీనేతలు గెలుపు ప్రయ త్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దానికి తోడు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, మరియు బిజెపి కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రయత్నా లు చేస్తున్నారు. . ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పైచేయి వివిధ పార్టీలు సాధించేందుకు సిద్ధమయ్యా రు. ఎన్నికలను పెద్దపల్లి జిల్లాలోని మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఠాగూర్ చాలెంజిగా తీసుకున్నారు. ప్రజలు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు సమయం దగ్గరపడుతున్న తరుణంలో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. గెలుపు గుర్రాలను బరిలో దింపేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి. రిజర్వేషన్ మాట పక్కన పెడితే ఈ సారి ఏది ఏమైనా మనం అనుకున్న అభ్యర్థి గెలుపు కోసమే పని చేయాలని రహస్య ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి ప్రధాన పార్టీలకు ఎవరికి మద్దతు ఇస్తే వారిచే విజయం పొందే అవకాశాలను పార్టీలు, కొంతమంది అభ్యర్థులు చక్రం తిప్పుతున్నారు.ఏది ఏమైనా 20 నెలల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండడంతో గ్రామాల్లో నయా జోష్ వచ్చింది. సర్పంచ్ లేక గ్రామాల్లో పనులన్నీ కుంటూ పడిపోయాయి. ఉపసంహరణ అనంతరం బరిలో ఎవరు ఉంటారో పోటీ ఉంటుందో చూడాల్సి ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థుల మధ్యనే పోటీ తీవ్రంగా ఉంటుంది. ఎలాగైనా సత్తా చాటాలని టిఆర్ఎస్ చూస్తుంటే కాంగ్రెస్ మాత్రం గెలుపు సాధించాలని ఎత్తుకుపోయి ఎత్తులు వేస్తోంది.

# మోడల్ చెరువుకు కొత్త కళ

## -ముస్తాబైన మోడల్ చెరువు మున్సిపల్ కమిషనర్ కె సమ్మయ్య కృషితో.. "రోల్ మోడల్"గా హుజురాబాద్ "మోడల్" చెరువు



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మోడల్ చెరువు ముస్తాబయింది. మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య కృషితో చెరువుకు కొత్త కళ చేకూరింది. హుజురాబాద్ పట్టణానికి ఉత్తరాన మామిండ్ల వాడ ఎగువన జమ్మికుంట రోడ్డుకు ఎడమవైపు మోడల్ చెరువు ఉంటుంది. చెరువు ఎప్పుడు చూసినా నీటితో కళకళలాడుతుంది. దీని కింద వందల ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేస్తున్నారు. వరదనీటితో పాటు ఎస్సారెస్పీ కాకతీయ కాలువ నీటితో చెరువు ఎప్పుడూ నిండుకుండను తలపిస్తుంది. ఈ చెరువుతో హుజురాబాద్ లో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి. ఈ చెరువును తాగునీటి రిజర్వాయరుగా మార్చాలనే ప్రతిపాదనలు ఎప్పటినుండో ఉన్నాయి. కానీ అమలుకు నోచుకోలేదు. గతంలో చెరువు మరమ్మతు పనులకు నిధులు మంజూరయ్యాయి. అప్పుడు చెరువు కట్టను బాగుచేసారు. కానీ తదనంతరం ఎవరూ పట్టించుకోకపోవడంతో.. చెట్లు పెరిగి చెరువు పరిస్థితి, కట్ట పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది.

**కమిషనర్ సమ్మయ్య చొరవతో..**

హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కె సమ్మయ్య చెరువుకు మరమ్మతులు చేయాలని సంకల్పిం చారు. హుజురాబాద్ కు మినీ ట్యాంక్ బండ్ లా మోడల్ చెరువు ఉంటుంది. ప్రకృతి రమణీయత మధ్య ఒకవైపు పచ్చని పొలాలు, మరోవైపు చెరువులో నీరు, ఇంకోవైపు కట్ట ఆకర్షణీయంగా ఉంటాయి. పట్టణ వాసులు, మామిండ్ల వాడకు చెందిన వారు చెరువు కట్టపై వాకింగ్ చేస్తారు. కానీ చెట్లు పెరిగి అపరిశుభ్ర వాతావరణం ఉండడంతో.. చాలా ఇబ్బంది పడుతున్నారు. దీన్ని గమనించిన కమిషనర్ చెరువు కట్టపై పెరిగిన చెట్లను తొలగించారు. అలాగే కట్టపై రోడ్డును చదును చేయించారు. అవసరమైన చోట మొరం పోయించారు. దీంతో చెరువుకు కొత్తకళ వచ్చింది. పలువురు పట్టణవాసులు సాయంత్రం వేళ చెరువుకు వాకింగ్ కు, సేద తీరేందుకు వస్తున్నారు. చిన్నపిల్లలు, యువతకు, మహిళలు వచ్చే విధంగా చెరువును తీర్చిదిద్దారు.

**మరింత అభివృద్ధి చేస్తాం.. :**

**కమిషనర్ సమ్మయ్య**

హుజురాబాద్ పట్టణానికి మోడల్ చెరువు ఒక మంచి స్పాట్ లా ఉందని, దీన్ని గుర్తించి అభివృద్ధి చేయాలని నిర్ణయించామని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో ఇప్పటికే మున్సిపల్ ఆవరణలో ఒక పార్కు ఉందని, దాన్ని కూడా ఎప్పుడు గ్రీన్ గా ఉండే విధంగా నిర్వహిస్తున్నామని, పట్టణ జనాభా పెరిగిందని, అలాగే జమ్మికుంట రోడ్డులో పట్టణం మరింత విస్తరిస్తోందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని చెరువును అభివృద్ధి చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. ఈ చెరువు పట్టణ వాసులకు వాకింగ్ కు, అలాగే ఆహ్లాదాన్ని పంచేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే కాలంలో పూల మొక్కలు, గ్రీనరీ పెంచి భద్రతా చర్యలు తీసుకుని మరింత ఆహ్లాదకర వాతావరణం ఉండే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. హుజురాబాద్ పట్టణ వాసులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, ఒకసారి సందర్శకులు రావడం అలవాటైతే.. మరింత గుర్తింపు వస్తుందన్నారు. చెరువు కట్టపై మలమూత్ర విసర్జన ఎవరు చేసినా ఫైన్ వేస్తామని, పారిశుధ్యాన్ని పాటించాలని, ఇకపై శానిటేషన్ సిబ్బంది ప్రతోరోజు చెరువు కట్టను పర్యవేక్షించే విధంగా సిబ్బందిని నియమిస్తామని కమిషనర్ తెలిపారు.

# చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 29 :** కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు గా నియమితులైన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంను రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు, సత్యంను కలసి శాలువతో శాత్కరించి శుభకాంక్షులు తెలిపారు.రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డితో కిరణ్ గౌడ్,సాయి,నిఖిల్ నరేష్‌లు సత్యంను కలిసి అభినందించారు.

# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో నో బ్యాగ్స్ డే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 29 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో నో బ్యాగ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం విద్యార్థి విద్యార్థులు ఎలాంటి బుక్స్ తీసుకొని రాకుండా కేవలం బ్రేక్ బాక్సులు మాత్రమే తీసుకొని రావడం జరిగింది నో బ్యాగ్స్ డే భాగంగా విద్యార్థుల విద్యార్థులు వారికి నచ్చినటువంటి ఆటలు పాటలు డ్యాన్సులు పాఠశాలలో చేసి ఎంతో ఆనందలతో మురిసిపోయారు అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులకు పూర్వంలో ఉన్నటువంటి ఆటలను వారికి ఆడిపించడం జరిగింది పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా మానసిక ఉల్లాసం కోసం ఈ నో బ్యాగ్స్ నేను నిర్వహించడం జరిగిందని తెలియపరిచారు విద్యార్థి విద్యార్థులకు పాఠశాల పట్ల ఉత్సాహం పెరుగుతుందని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజమణి భూలక్ష్మి గౌతమి నాగరాణి రాణి ప్రియాంక సంధ్య చామంతి పాల్గొన్నారు.

# జీపీ ఎన్నికల ఫేజ్-1 నామినేషన్లకు నేడే ఆఖరు

## -ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 29 :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఫేజ్ – 1 నామినేషన్ల దాఖలుకు నేడు శనివారం సాయంత్రం 05.00 గంటల వరకు గడువు ఉందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి ఫేజ్ లో రుద్రంగి మండలంలో 10 సర్పంచ్, 86 వార్డు సభ్యులు, వేములవాడ అర్బన్ మండలంలో 11 సర్పంచ్, 104 వార్డు సభ్యులు, వేములవాడ రూరల్ మండలంలో 17 సర్పంచ్, 146 వార్డు సభ్యులు, కోనరావుపేట మండలంలో 28 సర్పంచ్, 238 వార్డు సభ్యులు, చందుర్తి మండలంలో 19 సర్పంచ్, 174 వార్డు సభ్యులు స్థానాలకు వచ్చే నెల డిసెంబర్ 11 వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు.ఆయా మండలాల్లోని అర్హులైన అభ్యర్థులు నామినేషన్లు ఈ రోజు 05.00 గంటల వరకు దాఖలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఆయా ఆర్ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,నామినేషన్లు వేసే అభ్యర్థులకు అధికారులు,సిబ్బంది అందు బాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహిస్తా మని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

# తెలంగాణ చరిత్రలో దీక్షాదివస్ ఓ మహత్తర మలుపు

**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 29 :** తెలంగాణ చరిత్రలో దీక్షాదివస్ ఓ మహత్తర మలుపు అని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు అన్నారు. శనివారం జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం లో దీక్షాదివస్ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, మాజీ జడ్పీ చైర్ పర్సన్. దావ వసంత సురేష్, నూజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డిలతో కలసి విద్యాసాగర్రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2009 నవంబర్ 29న మాజీ సీఎం కేసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే నిలిచిపోయిం దని,నాడు కేసిఆర్ చేపట్టిన దీక్షకు నాటి యూపిఏ ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేసిఆర్ ప్రభుత్వ పాలన సాగించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలు మరవలేనినని, వారి ఆశయసాధనకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సంగి సత్తమ్మ, నాయకులు దేవేందర్ నాయక్, ఆవారి శివకేసరి బాబు, రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గొల్లపల్లిలో....**

గొల్లపల్లి మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ శ్రేణులు దీక్షాదివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ‘మాజీ మావోలు మాటలు పైలం!’

**-ప్రాణం మీదకు తెచ్చిన యూట్యూబ్ ఇంటర్వ్యూ**
**-వ్యూస్ కోసం వెలికితీసిన రహస్యాలు మాజీ మావోల ప్రాణాలపై చీకటి నీడలు**
**-ప్రసార మాధ్యమాల ఎరకు చిక్కి ప్రాణం మీదకు తెచ్చుకున్న చంద్రన్న**

**(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)**

రాజకీయాలు, పాత పగలు, గత కాలపు అగ్నికణాలు ఇవన్నీ మళ్లీ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అగ్రహారం గుట్టల్లో ఒక్కసారిగా చెలరేగి ఒక మాజీ మావోయిస్టు ప్రాణాన్ని బలితీసుకు న్నాయి.ఇది గత దశాబ్దాల మావో ఉద్యమ చరిత్రలో నిక్షిప్తమైన పగలు, బాధలు, రక్తకథలుఇవన్నీ ఇంటర్నెట్ యుగంలో మళ్లీ బయటికి వస్తున్న కొత్త ప్రమాద సంకేతం కూడా.సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటకు చెందిన సిద్ధన్న (57) దశాబ్దకాలం పాటు పీపుల్స్ వార్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.ఇటీవల ఒక యూట్యూబ్ ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన 1990 దశకంలో జగిత్యాల జిల్లాకు చెందిన ఒక వ్యక్తి హత్యలో తాను పాల్గొన్నట్లు వెల్లడిం చారు.ఆ వీడియోను చూసిన ఆ వ్యక్తి కుమారుడు జక్కుల సంతోష్, సిద్ధన్నపై తీవ్ర కక్ష పెంచుకున్నట్లు విచారణలో బయటపడింది.యూ ట్యూబ్ ద్వారా తన తండ్రిని చంపిన వ్యక్తి సిద్ధన్ననే అని తెలుసుకున్న జక్కుల సంతోష్ తన తండ్రిని చంపిన వాడిని ఎలాగైనా చంపేయాలన్న కసితో ప్రతీకారంతో రగిలిపోయాడు. పక్క ప్రణాళికతో సిద్దన్నతో తన అభిమానిగా పరిచయం చేసుకున్న సంతోష్ అతనితో తరచూ కలుస్తూ నమ్మకం తెచ్చుకున్నాడు. దావత్ చేసుకుందామని సిద్ధన్నను అగ్రహారం గుట్టల్లోకి తీసుకెళ్లి రాళ్లతో కొట్టి హతమార్చాడు.సంతోష్ జగిత్యాల పోలీసులకు స్వయంగా లొంగిపోయి హత్య చేసినట్లు అంగీకరించాడు. మావోయిస్ట్ ఉద్యమంలో సిద్ధన్న పేరు చిన్నది కాదు.2003లో ఒక్క రోజులో తొమ్మిది మంది సహచరులు “కోవర్టు హత్యాకాండ”లో బలైపోయినప్పుడు సిద్ధన్న అక్కడే ఉన్నాడు.ఆ ఘటన అతని మనసును జీవితం మొత్తం వెంటాడిం దని కూడా ఇంటర్వ్యూలో చెప్పాడు. 2004లో పోలీసులకు లొంగిపోయిన తరువాత జీవన యాత్ర మార్చుకున్నా గతం మాత్రం జీవితం అంతా వెంటాడింది. ఇప్పుడు మరణం రూపంలో ఎదురయ్యింది.

**యూట్యూబ్ ఇంటర్వ్యూలు.. మాజీ నక్సలైట్లకు కొత్త ముప్పు**

ఇటీవలి కాలంలో లొంగిపోయిన మాజీ మావోయిస్టులు యూట్యూబ్ ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ పాత సంఘటనలను,హత్యలను,పార్టీ ఆదేశాలను బయటపెడుతున్నారు. చానళ్లకు ఇది సెన్సేషన్.వ్యూస్ పెంచే సమాచారం.కానీ మాజీ నక్సలైట్లకు మాత్రం ఇది కొత్త సంక్షోభానికి, ప్రమా దానికి దారితీస్తుందని తెలియడం లేదు.వ్యూలు పెంచడానికి ఇంటర్వ్యూల లో పలు యూట్యూబర్లు పాత నేరాల గురించి మాట్లాడేవిధంగా ప్రేరేపిస్తుం డటం మాజీ నక్సలైట్లను ఇరుకున పెడుతోందని వాస్తవాన్ని గ్రహించలేక పోతున్నారు.సిద్ధన్న హత్య దీనికే పెద్ద నిదర్శనం.గత కొన్నేళ్లుగా లొంగిపోయిన మాజీ మావోయిస్టుల కథలు యూట్యూబ్లో హిట్ అయ్యాయి. మరిన్ని వీక్షణలు,మరిన్ని ఇంటర్వ్యూలు, మరిన్ని ఒప్పుకోలుఅయితే ఈ ఒప్పుకోళ్లే పాత పగలకు తలుపులు తెరుస్తున్నాయి. సిద్ధన్న హత్య ఈ ధోరణికి తాజా ఉదాహరణ.“గతంలో నేను ఇలా చేశాను”అని చెప్పడం,అదే గతం మళ్లీ కత్తిలా తిరిగి వారిపై పడడం,అదే ఇప్పుడు ప్రజాబాహుల్యంలో చర్చగా మారింది. మాజీ మావోయిస్టులు తమ గతాన్ని వివరించే ప్రతి ఇంటర్వ్యూలో తాము మర్చిపోయినా,బాధిత కుటుం బాలు మాత్రం మర్చిపోవు.“ఏ మాట అయినా పగను మళ్లీ రగిలిస్తుంది”అనేది ఈ ఘటన చెప్పిన పెద్ద సందేశం. అడవుల్లో జరిగిన రక్తకథలు బయట పెట్టే ప్రతి మాట..ఎవరి హృదయంలో ఎప్పుడు మంట రగులుతుందో ఎవరికీ తెలియదు. అందుకే మరోసారి గుర్తు చేసే మాట ’మాజీ మావోలు జర మాట పైలం! పబ్లిక్లో చెప్పే ప్రతి మాట యూట్యూబ్ లో వెలుగులోకి వచ్చే ప్రతి నిజం సెకండ్లలో వ్యూస్ పెంచుతుం దేమో, కానీ అదే మాటసంవత్సరాలుగా దాగి ఉన్న పగలను మళ్లీ సజీవం చేస్తుందనే వాస్తవాన్ని సిద్ధన్న మరణం వెలుగులోకి తెచ్చింది.

# రిటైర్డ్ సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించారు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 29 :** సెంటినరీ కాలనీలోని రాణిరుద్రమ దేవి స్టేడియం లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం లో విశ్రాంత ఉద్యోగుల ఎదుర్కొంటున్న పలు సమస్యలు పెన్షన్ పెరుగుదల, అన్ లిమిటెడ్ మెడికల్ వసతి, గృహ వసతి, ఫ్రీ బస్ సౌకర్యం ఇంకా అనేక సమస్యల పై చర్చించి యాజమాన్యం మరియు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.స్థానిక సంస్థల ఎన్నికలలో విశ్రాంత ఉద్యోగుల గెలుపు కోసం ప్రతి విశ్రాంత ఉద్యోగి అండగా నిలవాలని తీర్మానించడం జరిగింది.2025 డిసెంబర్ 29 న వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం సెంటినరీ కాలనీలో నిర్వహించి భవిషత్ కార్యక్రమాల గురించి చర్చించడం జరుగుతుంది.ఈ సమావేశం లో సింగరేణి ఆల్ రిటైర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య, ఉపాధ్య క్షులు వేగోలపు మల్లయ్య,చిలుకల జవహర్, ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ,ట్రెజర్ వంగ రాజసమ్మయ,జాయింట్ సెక్రటరీ తోట మొండయ్య నాయకులు మహమ్మద్ రఫీ,పాముల శేషగిరి,k.మహేందర్, రామిడి వెంకటేశ్వర్లు,చిట్టవేన రాజేశం, మాస లక్ష్మయ్య,సలీం,నూనె రాజేశం, ఐలయ్య, కొండ సమ్మయ్య , కె.శ్రీనివాస్ రెడ్డి,కటకం సుగుణాకర్,కొండపల్లి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో చేనేత కార్మికుడి మృతి



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, నవంబర్ 29 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె కు చెందిన ఐట్ల రాజేందర్ అనే చేనేత కార్మిక యువకుడు శనివారం ఉదయం పనులు చేసుకొంటున్న సమయంలో ఉన్నట్టుండి చాతిలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలోనేమృతి చెందినట్లు కుటుంభ సభ్యులు తెలిపారు.మృతుడురాజక్కపల్లె ఇంటివద్ద హ్యాండ్లూమ్ నడుపు తూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఇంటికి పెద్దదిక్కయిన ఈయన మృతితో కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక




**చురకలు విలేకరి,రాయికల్,నవంబర్ 29 :** జగిత్యాల జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో తక్కువ ఖర్చుతో లేదా ఖర్చులేని బోధనోపకరణాలను రూపొందించి ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించిన రాయికల్ మండలం కుమ్మరిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. శనివారం జిల్లా విద్యాశాఖాధికారి రాము అభయ్ రాజ్ కు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించారు.ఉపాధ్యాయ విభాగంలో రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపికైన అభయ్ రాజ్ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్,పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు,ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి,రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్,మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య,ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## ఇందిరమ్మ చీరలో వెళ్ళి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 29 :** తెలంగాణ రాజకీయ పరిణామాల్లో భాగంగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు,ఇందిరమ్మ చీరలు ధరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించాలని పిలుపునిచ్చారు అనే అంశం రాజకీయ చర్చకు దారితీసింది.ఈ నేపథ్యంలో,కల్వచర్ల గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న డాక్టర్ శరణ్య యాదవ్ నేడు తమ నామినేషన్ పత్రాలను ఇందిరమ్మ చీరలోనే వేసిన విషయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళా సాధికారత మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని వ్యక్తపరిచే సంకేతాత్మక చర్యగా ఇది పరిగణించబడుతోంది.గ్రామస్థులు, స్థానిక నాయకులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ శరణ్య యాదవ్కు తమ మద్దతును ప్రకటించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామం గ్రామ రాజకీయాలను మరింత ఉత్సాహభరితంగా మార్చింది.

## జిల్లా మెడికల్ అసోసియేషన్ కార్యదర్శిగా డాక్టర్ అభినయ్

**-డాక్టర్ అభినయ్కి గ్రామస్తుల శుభాకాంక్షల వెల్లువ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట,నవంబర్ 29 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గా ఏకగ్రీవంగా అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అభినయ్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ అభినయ్కి వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# డంపింగ్ యార్డు తరలింపునకు చర్యలు

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 29 :** ధర్మపురి పట్టణంలోని గోదావరి ఒడ్డున ఉన్న డంపింగ్ యార్డు తరలింపుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం డంపింగ్ యార్డు సమస్యను స్థానిక నాయకులు ఆయన దృష్టికి తీసుక రావడంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో పాటు, హైదరాబాదు నుండి ప్రత్యేక రీసైక్లింగ్ నిపుణులను పిలిపించి డంపింగ్ యార్డు పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును పూర్తిగా తరలించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆధునిక రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే శాఖాధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, అమలు చర్యలను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పేర్కొన్నారు. పుష్కరాల ఏర్పాట్లు ర్వాట్లు హడావిడిగా కాకుండా,ప్రత్యేక నిధులు! కేటాయించి సమగ్రంగా పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా సేవరేజి ప్లాంట్ ఏర్పాటు పనులు కూడా ప్రగతి దశలో ఉన్నాయని చెప్పారు.డంపింగ్ యార్డు మార్పు, రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కోసం ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం వెనుకాడదని మంత్రి స్పష్టం చేశారు. ధర్మపురిలో విద్యా, వైద్య రంగాలకు నూతన వసతులు స్థానిక అభివృద్ధి వివరించిన మంత్రి, ధర్మపురిలో డిగ్రీ కళాశాల మంజూరు కాగా, జూన్ నెల ఓనుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని, మండలంలో పోస్ట్ మార్టం యూనిట్ను ఏర్పాటు చేయనున్నట్లు, నైట్ కళాశాల ప్రారంభానికి కూడా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సంఘనబట్ల దినేష్, అలయ చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహారాజు ప్రసాద్, అప్పం తిరుపతి, బొంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్ మండలంలో పోటాపోటీగా నామినేషన్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 29 :** కమాన్ పూర్ మండలంలో చివరి రోజు శనివారం భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. కమాన్ పూర్ మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీ లతోపాటు 92 వార్డులకు 9 సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. కమాన్ పూర్, గుండారం, జూలపల్లి, పెంచికలపేట, పేరా పల్లి, రొంపి కుంట, నాగారం, గొల్లపల్లి, సిద్ది పల్లె గ్రామాల నుండి సుమారు ఒక్కో సర్పంచ్ పదవికి ఐదు నుంచి ఆరు నామినేషన్లు పడ్డాయి. అలాగే 92 వార్డులకు గాను సుమారు 200 పైగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ వద్ద ఎలాంటి నవాంఛనీయ సంఘటన జరగకుండా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అలాగే ఎంపీడీవో సాదినేని ప్రియాంక సౌమ్య ఎప్పటికప్పుడు నామినేషన్ల పర్వాన్ని పరిశీలించారు. భారీగా నామినేషన్లు కావడంతో ఐదు గంటల లోపు వచ్చిన నామినేషన్లు తీసుకొని పరిశీలించారు. జూలపల్లిలో సర్పంచ్ పదవికి 11 నామినేషన్లు వార్డు సభ్యులకు 44 నామినేషన్లు, కమాన్ పూర్ %శ్రీశీ% సర్పంచ్ పదవికి 19 నామినేషన్లు వార్డు సభ్యులకు 41 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అలాగే రొంపిగుంటలో సర్పంచ్ పదవికి ఆరు నామినేషన్లు వార్డు సభ్యులకు 21 నామినేషన్ దాఖలు అయ్యాయి నాగారంలో సర్పంచ్ పదవికి మూడు నామినేషన్లు వార్డు సభ్యులకు 23 నామినేషన్ దాఖలు అయ్యాయి పెంచికలపేటలో సర్పంచ్ పదవికి ఆరు నామినేషన్లు వార్డు సభ్యులకు 15 నామినేషన్ దాఖలు అయ్యాయి. దీంతో శనివారంతో నామినేషన్ల ఘట్టం ముగిసింది. ఆదివారం స్క్రూటీ జరగనుంది.



# అయ్యప్ప స్వామి పడిపూజ





**-స్వామివారికి పంచామృత అభిషేకాలు**

**-భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**

**చురకలు విలేకరి, జగిత్యాల , నవంబర్ 29 :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పటణంలోని వెల్లుల రోడ్డు ప్రాతంలోని గురుస్వామి కోలిపాక రాజు - వనిత దంపతు ల ఇంట్లో శనివారం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఆడంబరంగా జరిగింది. అయ్యప్ప స్వామి అలయ అర్చకులు అశోక్ శర్మ గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ,గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.మెట్లు వెలిగించి పుజించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.పూజా కార్యక్రమాల అనతరం గురు సన్మానం జరిగింది ఈ కార్యక్రమంలో గురు స్వాములు అంకతి భరత్ కుమార్, జిందం ప్రతప్ ,ఉరేటి రంజిత్, అరె రమేష్, ఓడ్డెపెల్లి రవి,పుప్పాల రాజేశ్,నరేంధర్,మల్లేశం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉట్టికి ఎగరనోడు

# స్వర్గానికి ఎగురుతాడా...



**-ఇది గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల పరిస్థితి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 29 :** ఉట్టికి ఎగరనోడు స్వర్గానికి ఎగురుతాడా అన్న చందంగా మారింది సర్పంచ్ అభ్యర్థుల పరిస్థితి. కనీసం వార్డు సభ్యుడుగా కూడా గెలవలేని వారు ఏకంగా సర్పంచ్ పదవికి నామినేషన్లు వేస్తున్నారు. ఇంటి పక్క వారే ఓటు వేసే పరిస్థితి లేని వారు సైతం సర్పంచ్ గా బరిలో ఉంటూ నామినేషన్లు వేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సర్పంచి పదవి అంటే ఆశ మాసి కాదు డబ్బున్న వ్యక్తి మాత్రమే గెలిచే పరిస్థితి ఉంది. గతంలో ఏదో అభిమానంతో ఓటు వేసేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతా ఓట్ల అంటేనే డబ్బుమయంగా మారాయి. కనీసం వార్డ్ మెంబర్ గెలవాలన్నా చిన్న గ్రామపంచాయతీలో రెండు లక్షలకు తక్కువ వ్యయం కాదు. అలాగే సర్పంచ్ గెలవాలన్నా 20 లక్షలకు తక్కువ వ్యయమయ్యే పరిస్థితి లేదు. గట్కకు లేదు రా అంటే జట్కా బులావ్ అన్న సామెత గా ఉంది ఒక్కొక్కరి పరిస్థితి. ఒక్కొక్క వ్యక్తి నామినేషన్ వేస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. కనీసం డిపాజిట్ కూడా దక్కని వ్యక్తులు నేను గెలుస్తున్నాను అని విర్రవీగుతున్నారు. నేడు ప్రజల్లో అభిమానం డబ్బులు ఉన్న వ్యక్తుల వైపే ఓటర్లు మొగ్గ చూపుతున్నారు.

## అనారోగ్యంతో.. డాక్టర్ వి విశ్వనాథరావు

# సతీమణి సులోచన మృతి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 29 :** హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు దివంగత డాక్టర్ వొడితల విశ్వనాథరావు సతీమణి డాక్టర్ సులోచన (75) అనారోగ్యంతో శనివారం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. డాక్టర్ విశ్వనాథరావు వృత్తి రీత్యా కాజీపేటలో స్థిరపడ్డారు. ఆయనకు కాజీపేట హనుమకొండ వరంగల్ పట్టణాలలో మంచి పేరు ఉండేది. సుమారు 45 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు ప్రజా వైద్యునిగా సేవలందించారు.రవి నర్సింగ్ హోమ్ ఆసుపత్రిని నిర్వహిం చారు.మాజీ రాజ్యసభ సభ్యులు దివంగత సింగాపురం రాజేశ్వరరావు, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు సోదరుడే విశ్వనాథరావు.విశ్వనాథరావు సతీమణి డాక్టర్ సులోచన మృతితో వారి కుటుంబంలో విషాదం నెలకొంది.విశ్వనాథరావు కుమార్తె డాక్టర్ లలిత ఆదివారం సాయంత్రం అమెరికా నుండి వచ్చిన అనంతరం సోమవారం హనుమకొండలో అంత్య క్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె పార్థివ దేహం కాజీపేటలోని వారి నివాసానికి ఆదివారం సాయంత్రం చేరుకుం టుంది.విశ్వనాథరావు ఎ సులోచన దంపతుల కుమార్తె డాక్టర్ లలిత అమెరికాలో స్థిరపడగా కుమారుడు డాక్టర్ వి పవన్ కుమార్ హనుమ కొండలో ప్రముఖ రేడియాలజిస్ట్ గా సేవలందిస్తున్నారు. అలాగే కోడలు డాక్టర్ సుస్మిత నేత్ర వైద్యురాలిగా పనిచేస్తోంది.డాక్టర్ సులోచన కాకతీయ యూనివర్సిటీలో జువాలజీ అధ్యాపకు రాలిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. డాక్టర్ సులోచన మృతికి మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్,కాంగ్రెస్ నేత ప్రణవ్, వొడితల కిషన్ రావు, శ్రీనివాసరావు, ఇంద్రనీల్, కరీంనగర్ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, పీవీ మదన్ మోహన్ రావు,కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు సంతాపం తెలిపారు.డాక్టర్ సులోచనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.